

రొట్టెల పండుగలో పాల్గొన్న 'బీద'

ప్రజాశక్తి-నెల్లూరు : బారాషాహీద్ వద్ద జరుగుతున్న రొట్టెల పండుగలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు దేవరాల సుబ్రహ్మణ్యం, 27వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, రూరల్ నియోజ కవర్గం వైసిపి నాయకులు పాల్గొన్నారు.రొట్టెల పండగ సందర్భంగా 2024 వ సంవత్సరంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి విజయకేతనం ఎగురవేయాలని, వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు రొట్టెలను నెల్లూరు చెరువులో వదిలారు.

ఉదయగిరిలో కుదరని సయోధ్య..!

'వేమిరెడ్డి' నివాసంలో ప్రత్యేక భేటీ- వెనక్కి వెళ్లిపోయిన మేకపాటి రాజారెడ్డి

ఉదయగిరి వైసిపిలో నెలకున్న విభేదాలను చక్కబెట్టడానికి వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గత కొద్ది రోజులుగా మేకపాటి కుటుంబానికి, స్థానికంగా ఉన్న కొందరి నేతలకు పచ్చగడేస్తే భగ్గు మంటుంది. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎంపిగా పోటీచేయనున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నేతలను సమన్వయ పరచడానికి ఆదివారం మాగుంట లేవుట్‌లోని ఆయన నివాసంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మేకపాటి కుటుంబంలోని విక్రమ్‌రెడ్డి, రాజారెడ్డి హాజరయ్యారు. అసమ్మతి నేతలు తమ అనుచరులతో భారీగా తరలివచ్చారు. రాజారెడ్డి వచ్చి వెళ్లిపోయారు. సయోధ్య కుదరలేదు.

ఉదయగిరి అసమ్మతి నేతలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో భేటీ అయిన దృశ్యం

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

వైసిపిలో గ్రూపు తగాలు తీవ్రంగా ఉన్నాయి. జిల్లాలోని ఎక్కువ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లాలో కావలి, నెల్లూరు సిటి, గూడూరు, వెంకటగిరి, ఉదయగిరి నియోజవర్గాల్లో నేతల మధ్య విభేదాలు తారా స్థాయికి చేరాయి. ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబానికి స్థానికంగా ఉన్న కొందరు నేతలకు తొలి నుంచి పొసగడం లేదు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి వైసిపిని వీడటంతో అనేక మంది ఇక్కడ నుంచి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. మేకపాటి రాజమోహన్‌రెడ్డి తన సోదరుడు వ్యాపారవేత్త మేకపాటి రాజారెడ్డిని 2024లో ఉదయగిరి నుంచి పోటీకి దింపుతున్నారు. మేకపాటి కుటుంబానికి వ్యతిరేకంగా కొందరు గ్రూపుగా ఉన్నారు. ఇటీవల ఉదయగిరి నియోజ కవర్గంలో రాజారెడ్డి పరిచయ కార్యక్రమంలోనూ అసమ్మతి నేతలకు పిలుపురాలేదు. ఈ నేపథ్యంలో ఉదయగిరి నేతల మధ్య సయోధ్య కుదరచ్చడానికి ఎంపి, పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి చొరవ తీసుకున్నారు. ఆదివారం ఉదయం మాగుంట లేవుట్‌లోని ఆయన నివాసంలో మేకపాటి కుటుంబ సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, మేకపాటి రాజారెడ్డితోపాటు అసమ్మతి నేతలు చేజర్ల సుబ్బారెడ్డి, ఒబుల్‌రెడ్డి, గురవారెడ్డి, అల్లూరు రాజు, చేజర్ల చలమారెడ్డి వచ్చారు. అసమ్మతి నేతలు భారీగా తన అనుచరులతో కలిసి వచ్చారు. అందరూ బయట ఉండగా నేతలతో వేమిరెడ్డి ప్రత్యేకంగ భేటీ అయ్యారు. పార్టీ విజయం కోసం అందరూ కలిసి పనిచేయాలని సర్దుబాటు చేసినట్లు తెలిసింది. విభేదాలు ఉన్నా, పక్కన పెట్టి పార్టీ అభ్యర్థి విజయం కోసం పనిచేయాలని అసమ్మతి నేతలకు చెప్పినట్లు తెలిసింది. అందరినీ కలుపుకు వెళ్లాలని మేకపాటికి చెప్పినట్లు తెలిసింది. అసమ్మతి నేతలు, వారి అనుచరులు ఎక్కువ మంది రావ డంతో ఉదయగిరిలోనే మాట్లాడుకుంటామని మేక పాటి రాజారెడ్డి పదినిమిషాలు ఉండి వెళ్లిపో యారు. విక్రమ్‌రెడ్డి, ఇతర నేతలతో వేమిరెడ్డి ప్రబాకర్ రెడ్డి మధ్యాహ్నం 1 గంటల వరకు మాట్లాడినట్లు తెలిసింది. సమావేశం సంపూర్ణంగా ముగిసినట్లు తెలిసింది. సయోధ్య కుదరలేదని సమాచారం. ఉదయగిరి నేతల మధ్య ఇప్పట్లో అవగాహన కుదరదని, మేకపాటి కుటుంబం తమకు దూరం పెడుతోందని అసమ్మతి నేతలు వాపోయినట్లు తెలిసింది. ఏం జరుగుతుందో చూడాలి.

జనసంద్రం..

- రెండో రోజు అదే జోష్
- కిక్కిరిసిన దర్గా ప్రాంతం
- పోలీసుల విశిష్ట సేవలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

రొట్టెల పండుగ రెండోరోజు ఆదివారం కావడంతో బారాషాహీద్ దర్గా, స్వర్ణాల చెరువు జన సంద్రమైంది.కర్నాటక, తమిళనాడు, తెలంగాణా ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్స్, కళాశాలలకు శెలవు కావడంతో రెండో రోజు భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. రొట్టెల కోసం ఎగబడ్డారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు విస్తృత సేవలు చేశారు. భక్తుల రద్దీ పెరగడంతో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు సిసి కెమెరా నిఘా పెట్టారు. బయట ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో నెల్లూరు నగరం కిటకిటలాడింది..

రొట్టెల పండుగ రెండో రోజు భక్తులతో బారాషాహీద్ దర్గా, స్వర్ణాల చెరువు జన సంద్రంను తలపించింది. ఆదివారం సెలవు కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేలాది వాహనాలతో నెల్లూరు నగరం కిక్కిరిసి పోయింది. రాత్రి , పగలు తేడా లేకుండా భక్తుల దర్గాను సందర్శించుకుంటున్నారు. విద్య, వైద్యం, గృహ నిర్మాణం, పెళ్లి, విదేశీయానం,తోపాటు అన్ని రకాల రొట్టెల కోసం జనం తొక్కిసలాట చేసుకున్నారు. ఒక్క విభాగానికి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. హిందూ, ముస్లీం, క్రిస్టయన్లు, కులాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. జనం అధికంగా రావడంతో దర్గా ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అడుగడునా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించారు. ఎవరైనా తప్పిపోతే వెంటనే తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్‌పి కె. తిరుమలేశ్వరరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్. ఏర్పాట్లు పరిశీలించారు. మూడు షిఫ్టులో 24 గంటలు విధులు నిర్వహిస్తున్న నెల్లూరు నగర పాలక సంస్థ, పోలీసు, అగ్నిమాపక, మత్స్య, విద్యుత్ శాఖల సిబ్బంది. భక్తుల ప్రశంసలు అందుకుం టున్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ మరియు ఇతర శాఖలు చేసిన విస్తత ఏర్పాట్లు, సేవలు పట్ల భక్తులు సంతప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఆదేశాలతో యువ ఐఎఎస్ అధికారి మున్సిపల్ కమీషనర్ వికాస్ మర్మత్ రాత్రి, పగలు అక్కడే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. పోలీసు శాఖ సేవలకు భక్తులు, కొనియాడుతున్నారు. మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్యం ఏర్పాట్లు పటిష్ఠంగా చేపడుతున్నారు. ఎక్కడా చెత్తా, చెదారాలు లేకుండా నిత్యం మంచినీరు మరుగుదోడ్లు, వంటివ ఇచేపట్టారు. రెడ్ క్రాస్ వాలంటీర్లు అందరికీ సేవలందిస్తున్నారు. భక్తులతో దర్గా కిక్కిరిసిపోతుంది. క్యూ లైన్లోని భక్తులకు దర్గా సందర్శంచిడానికి రెండు గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎక్కడా వాహనాలను దర్గా ప్రాంతానికి అనుమంతించడం లేదు.

మణిపూర్‌లో దాడులను నివారించాలి

ప్రజాశక్తి-కందుకూరు : మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండను నివారించాని, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ జె.డి.బి.ఎం టౌన్ బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో చర్చి దగ్గర నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఆదివారం నిరసన ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చర్చి ఫాస్టర్ గడ్డం జాన్ మాట్లాడుతూ దేశంలో క్రైస్తవుల పై దాడులు పెరిగిపోయా యన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న దారుణకాండ అందుకు నిదర్శన మన్నారు. తక్షణమే అక్కడి దాడులను నిలువరించాలన్నారు. ప్రభు కుమార్, మద్దాలి రమేష్, కొండేటి కరు ణాకర్, వంగేవరపు జయకుమార్, చదలవాడ శ్యాం సుధాకర్, చదలవాడ కొండయ్య, సూరపోగు ఏసుదాస్, స్త్రీల సమాజం ప్రతినిధులు జంగాల మణి రవి, సూరపోగు రోజులీల పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి - కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సెప్టెంబర్ 7న అంకమ్మ తల్లి పునప్రతిష్ట కార్యక్రమం జరగనుది. ఈ నేపథ్యంలో అమ్మవారి కోసం ఆదివారం భూమా సత్య నారా యణ సతీమణి అనిత 1 గ్రాము బంగారం విలువ చేసే నగదు రూ 6251 నగదును, ఆరికట్ల ప్రసాద్ భార్య మహాలక్ష్మి 1 గ్రాము బంగారం విలువ రూ6251 నగదు, బత్తిన చంద్రశేఖర్ భార్య సుశీల 1 గ్రాము బంగారం విలువ రూ 6251 నగదును యెనిమిరెడ్డి వెంకటరెడ్డి, లింగయ్య నాయుడు, మాదాల మాల్యాద్రి, కొండూరి వసంతరావులకు అందజేశారు.

దర్జీల సమస్యలు పరిష్కరిస్తాం..

ప్రజాశక్తి-కందుకూరు : దర్జీల సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు టౌన్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదివారం జరిగిన ఆత్మీయ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి టైలర్ల సమస్యలను తీసుకెళ్లారు. ఆయన స్పందించి ఆ సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు. టైలర్ల జీవన అభివద్ధి కోసం తన వంతు సాయంగా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి శ్రీ శక్తి కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభిస్తామని, ఈ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాల ద్వారా అనేకమంది తర్ఫీదు పొంది వారి జీవనాభివద్ధికి ఈ శిక్షణ తోడ్పడే విధంగా చేస్తానని టైలర్లకు హామినిచ్చారు. కొంత మంది మహిళలు తమ సమస్యలను ఆయన దష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావును కందుకూరు టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు పట్టణ టైలర్స్ అధ్యక్షులు షేక్ రఫీ పట్టణ టైలర్స్ మహిళా అధ్యక్షురాలు రావి సరిత,గౌరవ సలహాదారుడు షేక్ సుల్తాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా నాయకులు షేక్ నాయబ్ పాల్గొన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సీనియర్ టైలర్లను సన్మానించారు. పట్టణంలోని టైలర్లు పాల్గొన్నారు.

'మెడికవర్'లో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రమాదకర పరిస్థితుల్లో బావిలోపడి మెడ , వెన్నెముక విరిగి అచేతన స్థితిలోకి వెళ్లిన ఓ యువకుడికి అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ విజయవంతంగా చేసి తిరిగి మామూలు స్థితికి తీసుకొచ్చినట్లు మెడికవర్ వైద్యశాల న్యూరో సర్జన్ డాక్టర్ దినేష్ గంగపట్నం పేర్కొన్నారు. ఆదివారం మెడికవర్ వైద్యశాలలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ గంగపట్నం మాట్లాడుతూ ఈ నెల 17న వెంకటాచలం ప్రాంతానికి చెందిన శ్రీకాంత్ ప్రమాదవశాత్తు బావిలో పడిపోయారన్నారు. ఈ సమయంలో ఆ యువకుడు బావిలో ఉన్న ఓ పెద్ద రాయిపై పడటంతో మెడ, వెన్నెముక విరిగిపోయి చేతులు, కాళ్లు చచ్చుపడిపోయాయన్నారు. కనీసం లేచి నిలుచోలేని స్థితిలో ఉన్న ఆ యువకుడిని రక్త సంబం ధీకులు వైద్య చికిత్సల నిమిత్తం మెడికవర్ వైద్యశాలకు తీసుకొ చ్చారన్నారు. మెడికవర్ వైద్యశాలలోని అత్యవసర విభాగంలో వైద్యులు పరీక్షలు నిర్వహించి తనకు సమా చారం ఇచ్చారన్నారు. పరీక్షలు నిర్వహించి జీవితంలో ఇక నడవలేనని నిరాశ నిస్పృహలో ఉన్న యువకుడికి ధైర్యం చెప్పి, వాస్తవ పరిస్థితులు ఆ యువకుడి రక్తసంబంధీకులకు వివరించి సర్జరీ చేశామన్నారు. శ్రీకాంత్ ఆరోగ్య పరిస్థితి మామూలు స్థితికి చేరుకుందన్నారు. బాధితుడు శ్రీకాంత్ తనను మామూలు స్థితికి తీసుకొచ్చిన మెడికవర్ హాస్పిటల్ సిబ్బందికి తాను రుణపడి ఉంటానన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

మణిపూర్ సిఎం రాజీనామా చేయాలి : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం నేత ఎం మోహనరావు

ప్రజాశక్తి-కందుకూరు : మణిపూర్ ముఖ్యమంత్రి బీ రెన్ సింగ్ రాజీనామా చేయాలని, మణిపూర్‌లో జరిగిన హింసాకాండకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని , మతోన్మాద బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, సిపిఎం ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నుంచి ఆర్‌టిసి డిపో వరకు అదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. డిపో దగ్గర సభ జరిగింది. ఎస్‌కె ము న్వ ర్ సుల్తానా అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహనరావు మాట్లాడారు. మణిపూర్‌లో మైతీలు, కుకీల తెగల మధ్య బిజెపి చిచ్చు పెట్టి విభజించి పాలించాలని ఎత్తుగడ వేసిందన్నారు. ఈ ఎత్తుగడలో కుకీలు బలైపోయారన్నారు. కార్పొరేట్లకు గనులు కట్ట బెట్టడం, కుకీ క్రిస్టియన్లను ఈ దేశం నుంచి తరిమి వేయాలి అనే తలంపుతో అక్కడ మారణ హోమం జరుగుతున్నా ప్రధాని మౌనం వహించడం దారుణమన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాలన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీ రెన్ సింగ్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు ము ప్ప రా జు కోటయ్య మాట్లాడుతూ పార్ల మెంట్ లో అవిశ్వాస తీర్మానం నోటీసు ఇస్తే చర్చకు సిద్ధ పడక పోవడం, ఓటింగ్ పెట్టక పోవడం ఏమిటన్నారు. మణిపూర్ మహిళలకు మద్దతుగా ఉండాల్సిన వైసిపి , టిడిపి బిజెపికి అంటకాగు తున్నాయని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. సిపిఎం నాయ కులు జి వెంకటేశ్వర్లు ఎస్‌ఎ గౌస్, జివిబి కుమార్, కొట్టే వెంకయ్య,పవి రామారావు, ఎస్‌డి గౌస్ భాషా,డి రామ మూర్తి, విజయ, శేషమ్మ, పద్మ, లలిత, అస్మా ,మల్లిక, ఎం ప్రసాద్, మాధవ మూర్తి.పి రవి ఉన్నారు.

ఆవాజ్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు : మణిపూర్ లో జరిగిన మరణ హెూమాన్ని ఆపాలి కేంద్ర ప్రభుత్వం మౌనం విడాలి మణిపూర్ మహిళలపై జరిగిన అమానుష కాండకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అవాజ్ నగర కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం 4వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్ ప్రాంతంలో ఆవాజ్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజల సహకారంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్ మాట్లాడుతూ గతంలో జమ్మూ కాశ్మీర్ ప్రస్తుతం మణిపూర్ లాంటి రాష్ట్రాలలో మైనార్టీల మీద దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులను ఖండించాల్సిన అవసరం భారతదేశంలో ప్రతి పౌరుడికి ఉందన్నారు. మణిపూర్ బాధితులకు న్యాయం చేయాలని ఇటువంటి సంఘటనలు తిరిగి మరలా పునరావృతం కాకుండా ఉండేందుకు కేంద్రం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నగర కార్యదర్శి రియాజ్ అహ్మద్ భాషా . జిల్లా కార్యవర్గ సభ్యులు రియాజ్ భాయ్ , ఎస్‌డి రవూఫ్, నగర కార్యవర్గ సభ్యులు సమీముల్లా, ఖాదర్ బాషా, ఫయాజ్ నాలుగవ డివిజన్ ఆవాస్ కమిటీ సభ్యులు బాదుల్లా, ఖాదర్ హుస్సేన్, ముజఫర్ ఎస్ డి సాదిక్ పాల్గొన్నారు.

నెల్లూరులో ఆవాజ్ ఆధ్వర్యంలో..

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐద్వా నేతలు

1న మహిళా పోరు యాత్ర

ప్రజాశక్తి-నెల్లూరు

దేశంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఈనెల 28న ప్రారంభించిన 'మహిళా పోరు యాత్ర' ఆగష్టు 1వ తేదీన జిల్లాలో ప్రవేశిస్తుందని ఆ సంగ: జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె మస్తాన్‌బీ, టి.శివకుమారి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో వారు మహిళా పోరు యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం ఐద్వా నాయకురాలు షేక్ మస్తాన్‌బీ, టి.శివకుమారి మాట్లాడుతూ భేటీ బచావో.. భేటీ పడవో.. అన్న నినాదంతో బిజేపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని, అధికారాన్ని చేజిక్కించుకున్న తరువాత దేశంలో మహిళల పరిస్థితి ఏ విధంగా ఉందో ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, మణిపూర్ ప్రాంతాల్లో జరుగుతున్న ఘటనలను పరిశీలిస్తే అర్ధమౌతుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, గుజరాత్,మహారాష్ట్ర వరుసగా మూడు స్థానాల్లో ఉండగా ఎపి 13వ స్థానంలో ఉందన్నారు. మణిపూర్‌లో మహిళలను దారుణంగా కాల్చివేస్తున్నారని, గిరిజన తెగలమధ్య మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య ద్వేషాన్ని పెంచుతుందన్నారు. మరో వైపు డిల్లీలో మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి బిజుభూషణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడితే సరైన చర్యలు తీసకోలేదన్నారు..మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని కోరుతూ ఈ యాత్ర జరుగుతుందన్నారు. జిల్లాలో జరిగే యాత్రను జయప్రదం చేయాలన్నారు. ఐద్వా నగర, రూరల్ కార్యదర్శులు షేక్ షాహీనా బేగం, కె.పద్మ మాట్లాడుతూ ఆగష్టు 1వ తేదిన జిల్లాలోకి ఈ పోరు యాత్ర ప్రవేశిస్తుందని, రూరల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం, నగర నియోజకవర్గ పరిధిలో సాయంత్రం బహిరంగ సభ నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాసంఘాలు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఐద్వా జిల్లా నాయకులు ఎం.ప్రమీల, ఎన్‌వి.సుబ్బమ్మ, ఎస్.సంపూర్ణ ఉన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి-కందుకూరు

మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగస్టు 2వ వారంలో హైదరాబద్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ ను జయప్రదం చేయడం కోసం ఎంఅర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ అదివారం కందుకూరు వచ్చారు. లక్ష్మీ పద్మావతి గెస్ట్ హౌస్ లోనీ కాన్ఫరెన్స్ హాల్లో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పి, ఎమ్‌ఈ ఎఫ్ అనుబంధ సంఘాల నియోజకవర్గ ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నంగి నాగరాజు మాదిగ మాట్లాడుతూ జరుగు తున్న పార్లమెంటు సమావేశంలోని ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు రెండో వారంలో లక్షలాది మంది మాదిగల తోటి మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి చిలక కిరణ్ కుమార్ , ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ప్రకాష్ , ఎం.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కత్తి ఐజక్ , ఎమ్మెస్ పి జిల్లా కన్వీనర్ ఆనంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ , కందుకూరు ఇంచార్జ్ గౌడపేరు కాంతారావు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు నాగరాజు

విఆర్‌ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : విఆర్‌ఎలకు పే స్కేలు అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎపిజిఈఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం నగరంలోని ఓ ప్రయివేట్ భవనంలో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేవం జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు, జిల్లా జానరల్ సెక్రటరీ దేవిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో సుమారుగా 23 వేల మంది రెవెన్యూ వ్యవస్థలో విఆర్‌ఎలుగా పనిచేస్తు న్నారన్నారు. వీరందరూ రూ.10,500ల వేతనం తీసుకుంటున్నారన్నారు. ఆ వేతనంతో వారి కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందన్నారు. 60 ఏళ్లు పైబడిన విఆర్‌ఎ వారసులకు ఉద్యోగాల కల్పన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి హరీష్ రెడ్డిమాట్లాడారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నగర అధ్యక్షుడు మట్లే. బాలరాజు , వర్కింగ్ ప్రెసిడెంట్ కర్లగుంట మల్లికార్జున ,వీఆర్‌ఎ అసోసియేషన్ నాయకులు దర్శకుంట. వెంకటేశ్వర్లు,స చాన్ బాషా ఉన్నానరు.

మాట్లాడుతున్న నాయకులు

'నారాయణ' మరదలు ఫిర్యాదు...!

కుటుంబంలో కలహాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : మాజీ మంత్రి పి. నారాయణ మరదలు ఆయనపై ఫిర్యాదు చేశారు. రెండు, మూడు రోజుల నుంచి సోషల్ మీడియాలో తన సోదరుడు భార్య పి. ప్రియా తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. తనను 29 ఏళ్ల నుంచి లైంగికగా వేధిస్తున్నారని, తన కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతున్నారని ఆమె ఆరోపణలు చేస్తున్నారు. ఇదే విషయమై నారాయణ సోదరుడు పి. సుబ్రమణ్యం సోషల్ మీడియాలో ఒక వీడియో పోస్టు చేశారు. తన భార్య మానసిన సమస్యతో బాధపడుతుందని, అందుకే తన సోదరుడుపై అలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు. ఈ సంఘటన జరిగిన వెంటనే ఆదివారం హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో నారాయణ, ఆయన సోదరుడిపై ఆమె ఫిర్యాదు చేసింది. ఈ కేసులో అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ప్రియా తండ్రి విశ్రాంత ఎస్‌పి, తన కుమార్తెకు ఇంతటి అన్యాయం జరిగితే ఎందుకు బయటకు రాలేదని ప్రశ్న వస్తుంది. వారి కుటుంబంలోని ఆస్తి తగాదుల కారణంగానే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని చెబుతున్నారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కుటుంబం మధ్య సయోధ్య కుదర్చడానికి ప్రయత్నం చేసినా కుదరలేదని ఆమె చెబుతోంది.ఎన్నికల నేపథ్యంలో నారాయణ రాజకీయ భవిష్యత్‌కు ఇలాంటి ఆరోపణలు అటంకంగా మారతాయని తెలుస్తోంది. కుటుంబంలో ఏర్పడ్డ ఈ సమస్యలు ఏవైపు దారి తీస్తాయో చూడాలి.

శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన యువకులు

టిడిపిలో యువత చేరిక

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఆదివారం దేవరపాలెం గ్రామనికి చెందిన యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని ఎంఎల్‌ఎ తెలిపారు. యువత తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి 2024 సార్వత్రిక ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని యువతను కోరారు. బొమ్మి నాగరాజు, యనమలమంద చిట్టిబాబు,కత్తి ప్రసాద్, తాటిపర్తి వాసు, నారాయణ, తాటిపర్తి వినోద్, అనిల్, సురేంద్ర పాల్గొన్నారు..

నేడు 'స్పందన' రద్దు

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సోమవారం నాడు రద్దు చేస్తున్నట్లు కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఎ.యస్., ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బారా షహీద్ రొట్టెల పండుగ నేపథ్యంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులకు దర్గాలో ప్రత్యేక విధులు కేటాయించినందున స్పందన వేదికను నిర్వహించడం లేదని తెలిపారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని జి. మేకపాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేసి యాగంటి జానకి ని ఎంఇఒలు, ఉపాధ్యాయులు ఆదివారం సన్మానించారు. కందుకూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఒ కె. సుబ్బారెడ్డి అధ్యక్షతన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలో సుదీర్ఘకాలం పనిచేసి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయురాలు జానకి సేవలను కొనియాడారు. కందుకూరు మాజీ ఎంఇఒలు, ప్రస్తుత ఇందుకూరుపేట, కావలి ఎంఈఓలు ఎస్. వెంకటేశ్వర నాయక్, బండి గోవిందయ్య, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ జానకి సేవలను కొనియాడారు. అనంతరం ఎంఇఒలు, కార్యాలయ సిబ్బంది, సిఆర్పీ (సిఆర్ఎంటి)లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు జానకి, ఓరుగంటి శివరామయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.

రైలు ఢీకొని ఇద్దరు మహిళలు దుర్మరణం

నెల్లూరు : బారాషాహి దర్గా రొట్టెల పండుగకు నగరానికి వచ్చిన గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన ఇద్దరు మహిళలు రైలు ఢీకొని మతి చెందారు. ఆదివారం సాయంత్రం నెల్లూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఆత్మకూరు బస్టాండ్ వద్ద రైల్వే వంతెన దాటుతున్న సమయంలో మధురై-నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ వారిని ఢ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ మహిళలు అక్కడిక్కడే మతి చెందారు. గతం లో ఇదే ప్రాంతం లో జరిగిన రైలు ప్రమాదంలో అనేక మంది మరణించినా రైల్వే శాఖ తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. ఇప్పటికైనా స్పందించి ఈ ప్రాంతంలో ప్రయాణికులు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలు ప్రదర్శన

ప్రజాశక్తి-మర్రిపాడు

స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శనను ఆగస్టు 6, 7 తేదీలలో జిల్లా కేంద్రంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన భవన్‌లో నిర్వహిస్తు న్నట్లు మండల ఆవాజ్ ఉపాధ్యక్షులు రహంతుల్లా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్య ఉద్యమం మహోజ్వల ఘట్టమని, భారతీయుల పోరాట పటిమకు త్యాగనిరతి, నిరుపమాన దేశభక్తికి ఆ ఉద్యమం నిలువటద్దమన్నారు. బ్రిటీష్ పాలకులు విభజించు పాలించు కుటిల నీతిని అమలుపరచి హిందూ ముస్లింగా విభజించారన్నారు. దేశంలో జరిగిన మతకలహాలు మైనారిటీ వర్గాల మధ్య విభజనకు కారణమయ్యాయన్నారు. ఈ ప్రదర్శనలో 350 మంది స్వాతంత్ర్య సమరయోధులు, వారి జీవిత చరిత్రలతో కూడిన ఫోటో ఎగ్జిబిషన్‌కు మండలంలోని పాఠశాలలు, కాలేజీ విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఆవాజ్ కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ప్రముఖ వైద్యులు డాక్టర్ పి.శ్రీధర్ – డాక్టర్ కె.జాన్సీ దంపతుల రెండో కుమారుడు పి.ఆశ్రిత్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లల మధ్య కేక్ కటింగ్ చేసి, పుట్టినరోజును నిర్వహించారు. అనంతరం పిల్లలందరికీ స్వీట్స్ పంపిణీ చేసి మంచి రుచికరమైన భోజనాన్ని పెట్టారు. కావలి పట్టణం డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగి స్మిత వారి కుమారుడు ఆల్ఫ్రెడ్ ఆల్బె పుట్టినరోజు సందర్భంగా ఎ పి ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ముసునూరులోని బాలికలకు దుప్పట్లు వితరణ చేసి అందరికీ చాక్లెట్స్ పంచారు. కావలి పట్టణం వైకుంఠం క్వాలిటీ చికెన్, మటన్ స్టాల్ నిర్వాహకులు పి వి రమణ కుమారుడు పి వి సోహన్ నాగ సూర్య పుట్టిన రోజు సందర్భంగా తుఫాన్ నగర్లో ఉన్న పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. కార్యక్రమాల్లో డాక్టర్ పి శ్రీధర్, వారి కుమారులు శ్రీజనిత్, ఆశ్రిత్, గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, దాత స్మిత, వారి కుటుంబ సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా , సంయుక్త సేవా సంస్థ సభ్యులు ఎం అజిత్ బాబు, ఎమ్‌విఎన్ ప్రసాద్‌రావు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

అచ్చమాంబకు పొంగళ్లు

ప్రజాశక్తి మర్రిపాడు

మండలంలోని పొంగూరు మాలి చేలలో వెలసి ఉన్న అచ్చమాంబ పేరంటాలు తల్లికి పొంగళ్ల కార్యక్రమాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అచ్చమాంబ తల్లికి పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు పొందారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చు కొంగుబంగారంగా వెలుగొందుతున్న అమ్మవారి దేవాలయానికి ప్రతి ఆదివారం మండలం చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆత్మకూరులో 'మంచి మాట'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

స్థానిక మేధా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఆదివారం మంచిమాట కార్యక్రమం నిర్వహించారు. ఈ నాటి మంచి మాట కార్యక్రమంలో ప్రధాన వక్తగా గడ్డం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మాట్లాడారు. కార్యక్రమంలో తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బారాయుడు, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి పెద వెంకటరెడ్డి, ఆర్థిక కార్యదర్శి గౌరవ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, సహాధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వర్లు, ఒమ్మిన సుబ్రహ్మణ్యం, ప్రచార కార్యదర్శి రవీంద్ర కుమార్, సమితి ప్రధాన సలహాదారు ఎస్ వి ఎల్ పి దయామణి, కె వి శేషారెడ్డి, ఎస్.యానాది రెడ్డి, దుగ్గా చంద్రశేఖర్ రెడ్డి, వెలిశెట్టి నారాయణ రావు, ఉపాధ్యాయులు ప్రతినిధి సుబ్బయ్య, నారాసింహ రెడ్డి, రామయ్య స్వామి, రామమోహన్ రెడ్డి, కృష్ణయ్య, పెంచలరెడ్డి, సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

వెంకారెడ్డికి మాలేపాటి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదివారం కావలి పట్టణ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వెంకారెడ్డిని వారి స్వగృహంలో పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హృదయానికి సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న వారు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు. వీరితోపాటు కావలి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వెండి కిరీటం బహూకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేతా అలగానంద స్వామి దేవస్థానంలోని సరస్వతీ దేవి విగ్రహానికి వెండి కిరీటాన్ని ఆదివారం ఎన్ఆర్ఐ చల్లా రవీందర్ రెడ్డి – రోహిణి దంపతులు బహుకరించారు. తిరుపతి పట్టణంలో తయారు చేయించిన వెండి కిరీటాన్ని రవీందర్ రెడ్డి సన్నిహితులు విశ్రాంత ఉపాధ్యాయులు కె.వి.శేషారెడ్డి – గిరిజ దంపతుల చేతుల మీదుగా దేవస్థానానికి సమర్పించారు. సరస్వతి విగ్రహానికి వెండి కిరీట ధారణ చేయించిన అనంతరం దేవాలయ పూజారి శ్రీనివాసశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శేషారెడ్డి సొంత ఖర్చులతో పూజకు వచ్చిన చిన్నారులకు నోటుపుస్తకాలు పెన్నులు బహుకరించారు.

జగనన్న కాలనీల్లో జనసేన నిరసన

ప్రజాశక్తి-కావలిరూరల్

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన జగనన్న కాలనీల్లో పేదోడి కల నెరవేరక పోగా, వైసిపి నాయకుల కల మాత్రం నిరవేరిందని చెప్పక తప్పదని జనసేన రూరల్ అధ్యక్షులు తుల్లూరు తిరుపతి స్వామి ఆరోపించారు. శనివారం కావలి మండలంలోని రుద్రకోటలో జనసేన వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు తమ నాయకులు సిద్ధు ఆదేశాల మేరకు తిరుపతి స్వామి ఆధ్వర్యంలో జగనన్న కాలనీలు ఫైలూర్ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ జగనన్న లే అవుట్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతి స్వామి మాట్లాడుతూ జగనన్న కాలనీల పేరుతో భూమి కొనుగోలులో భారీ అవినీతి జరిగిందని, అలాగే గ్రావెల్ తరలించి కోట్ల రూపాయల అవినీతికి ఎంఎల్ఎ పాల్పడ్డారని ధ్వజమెత్తారు. కానీ పేదోడికి మాత్రం సొంతింటి కల నెరవేరక ఆ కల కలలగే మిగిలిందని తెలిపారు. జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టి 4వసంతాలు పూర్తయినా కనీసం పేదలకు గృహ వసతి కల్పించలేని జగన్ ప్రజలను పథకాల పేరుతో మోసం చేస్తున్నారని ప్రజలు వాస్తవం గుర్తించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు తేజ, చిన్న, గోపి, మహేష్, శివ, సోహిత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలం దువ్వూరు గ్రామంలో ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ పర్యటించారు. ఫెయిల్యూర్ ఆఫ్ జగనన్న కాలనీ కార్యక్రమంలో భాగంగా జగనన్న ఇళ్ల కాలనీలను ఆయన సందర్శించారు. అనంతరం కాలనీలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులు గ్రామంలో కనీసం ఇంతవరకు ఒక్క ఇంటి నిర్మాణం కూడా చేపట్టలేదని విమర్శించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : ఫెయిల్యూర్ ఆఫ్ జగనన్న కాలనీ అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సోషల్ మీడియా క్యాంపెయిన్ ఆదివారం కలిగిరి, వింజమూరు మండలాల్లో ఉన్న జగనన్న లేఅవుట్లను జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉదయగిరి నియోజకవర్గ నాయకులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లుగా మిగిలాయని, నాలుగు సంవత్సరాల నుంచి ఇల్లు పూర్తయ్యాయని కల్లబొల్లి మాటలు జగన్మోహన్ రెడ్డి ప్రజలను తీవ్ర అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. అనంతరం కోలా విజయలక్ష్మి మాట్లాడుతూ జగనన్న రాయల్ ప్యాలెస్‌గా ఉన్నాయని వారు చెబుతున్నప్పటికీ అక్కడ రాయల్ ప్యాలెస్ మందు బాటిళ్లు తప్ప ఏమీ కనిపించడం లేదని ఆమె దుయ్యబట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సుధీర్, దిలీప్ కుమార్, వెంకట్, రామ చైతన్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

గోపురం ద్వారం ప్రారంభం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

జొన్నవాడ దేవస్థానం గోపురం దక్షిణ వైపు ఉన్న ద్వారంను దాతలు బెంగళూర్ సిటీ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ పోలీస్ మువ్వ చంద్రశేఖర్–ప్రీతి సెలిహా దంపతులు ఆదివారం ప్రారంభించారు. ఆలయ చైర్మన్ లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు దాతలకు స్వాగతం పలికారు. గాలి కామాక్షయ్య దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ నిందితులను శిక్షించాలి

అనంతసాగరంలో...

ప్రజాశక్తి-అనంతసాగరం

మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి క్రిస్టియన్‌లపై అక్కడ ఉన్న మైతీలు అనే బలమైన వర్గం వారు జరుపుతున్న దాడులను ఆపాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనంతసాగరం మండల కేంద్రంలో బద్వేల్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి గిరిజనులైన క్రైస్తవులపై విపరీతమైన దాడులు చేస్తూ మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారాలు చేసిన అక్కడ ఉండే బిజెపి ప్రభుత్వం జరుగుతున్న దారుణాలను అడ్డుకోకపోవడం దుర్మార్గమన్నారు. కనీసం దేశ ప్రధాని కూడా ఆ రాష్ట్రంలో జరుగుతున్న మారణకాండను ఖండించకపోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ గౌరవాన్ని తీసే విధంగా నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుందని దుయ్యబట్టారు. కావున బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలపై, దళితులపై, గిరిజనుల పై దాడులు విపరీతమయ్యాయని తెలిపారు. అలాగే మహిళలపై అత్యాచా రాలు విపరీతంగా జరుగుతున్నా యన్నారు. కావున బిజెపి విధానాలను ప్రతి భారతీ యుడు వ్యతిరేకించాలని కోరారు. కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా నాయకులు గంటా లక్ష్మీపతి, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, జెవివి నాయకులు వేము పెంచలయ్య, గాడి సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, భవనిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి మీరా మొహిద్దీన్, నాగులూరు వెంకటేష్, జకరయ్య, సంపత్ పాస్టర్, బోర్రబాబు, ఉదయ ప్రకాష్ తదితరులు, క్రిస్టియన్‌లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు బజార్ సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్ మహిళలపై అమానుషకాండకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల బాధ్యులు ఎస్‌కె బాబు మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న మారణహోమాన్ని కేంద్ర ప్రభుత్వం స్పందించి అణిచివేయాలని కోరారు. అసాంఘిక శక్తులు అరాచక వ్యక్తులు మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు గృహ దహనాలు మూకుమ్మడి అత్యాచారాలు ఏదేచిగా పోలీసులు సమక్షంలోనే జరుగుతున్న అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మణిపూర్‌కు రక్షణ బలగాలను తరలించిన ఇంతవరకు అక్కడ శాంతిని నెలకొల్ప లేకపోవడం దారుణమన్నారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోగండవరపు

కోవూరులో...

శేషయ్య, సుబ్బారావు, చాన్‌బాషా, అప్రోచ్, కాలేషా, మల్లికార్జున్ రెడ్డి, సురేష్, విజయ్, గండవరపు బుజ్జయ్య తదితరులున్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మణిపూర్ రాష్ట్రంలో అదివాసి గిరిజన మహిళలపై సామూహిక హత్యచారాలు హత్యలకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు డిమాండ్ చేశారు. మణిపూర్ కుకీ అదివాసి ప్రజలపై భయంకరమైన దాడులు మహిళలను నగ్నంగా రెండు కిలోమీటర్లు అత్యంత అమానుషంగా జుగుప్సాకరంగా వీధుల్లో ఊరేగించి పొలాల్లోకి ఈడ్చుకెళ్లి హత్యాచారం, హత్యలు చేశారని తెలిపారు. ఊళ్ళకి ఊళ్ళు కాలి బూడిద కుప్పలయ్యాయన్నారు. మతన్మోద రాజకీయలు వల్ల పెట్టి ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. మణిపూర్ సిఎం గానీ ప్రధాని మోడీ హోంమంత్రి అమీత్ షా ఖండించక పోవటం దారుణమన్నారు. మణిపూర్ అల్లర్లలో నష్టపోయిన భాదిత లకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. మహిళలను వివస్త్రలను చేసి హత్యకు పాల్పడిన నిందితులను వేంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. శాంతిని నెలకొల్పడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు బాసటగా నిలవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యుత్ ఉద్యోగుల పోరాటానికి సిఐటియుగా ప్రతి మండలంలో వారికి బాసటగా నిలవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టివివి ప్రసాద్, కటారి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పుల్లంపల్లి సుందరయ్య భవనం వద్దన ట్రాన్స్‌కో సెంట్రల్ స్కూల్లో జరుగు సిఐటియు వర్క్‌షాప్‌కు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగుల పోరాట కమిటీ పిలుపునిచ్చిన సమ్మెకు సిఐటియుగా మద్దతును అన్ని మండలాల సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. అలాగే స్కీం వర్కర్లైన అంగన్‌వాడీ, ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ తిరిగి పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను సత్వరమే పరిష్కరించాలని

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

కోరారు. స్కూల్ మధ్యాహ్న భోజన స్కీమ్ వర్కర్లకు బకాయిలు వారి కనీస వేతన ఇవ్వాలన్నారు. అలాగే పంచాయతీ కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలని నియోజకవర్గంలో ఉన్న పంచాయతీ కార్మికులకు రావాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు, ఎంపిటిసి కాకు విజయ, సిపిఎం మండల కార్యదర్శి ఫర్హీన్ బాషా, కాకు వెంకటయ్య, కోడె రమణయ్య, అన్ని మండలాల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ బృందం పర్యటన

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని గోపనపాలెం, కమ్మవారి పాలెం పంచాయతీల్లో స్వచ్ఛభారత్ స్వచ్ఛ సర్వేక్షణ్ టీం సభ్యులు ఆదివారం పర్యటించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా పంచాయతీలు అనుసరి స్తున్న తీరును పరిశీలించారు. వాలంటీర్లతో కలిసి ఆయా పంచాయతీల పరిధిలో పాలకులు అమలు చేస్తున్న పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మౌలిక అవస్థలు ఎలా ఉన్నాయంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో కమ్మవారిపాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్, గోపన పాలెం వైస్ సర్పంచ్ ఎదురూరి మాల్యాద్రి, సచివాలయల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బిజెపికి మద్దతుగా నిలవడం దారుణం

ప్రజాశక్తి-కావలి

పేరుకు మూడు ప్రాంతీయ పార్టీల పేర్లు, నేతలు వేరే కానీ కేంద్రంలో ఉన్న బిజెపికి దాసోహమై ప్రజావ్యతిరేక విధానాల్లో బిజెపిని వ్యతిరేకించకపోవడం, విమర్శించకపోవడం వారి దివాలాకోరు విధానానికి నిదర్శనమని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని, సామాజిక కార్యకర్త చాకలి కొండశారద పేర్కొన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎపిలో బాబు 'బి', జగన్ 'జె', పవన్ 'పి', అని బిజెపి కొత్తరూపుగా చంద్రబాబు నాయుడు, జగన్ మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ అవతరించడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దురదృష్టమని విమర్శించారు. బాబు, పవన్ ఎటూ బిజెపి కాళ్లు పట్టుకున్నట్లు ఎప్పుడో ప్రజలు గ్రహించారని తెలిపారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి, మోడీ కాళ్లు మొక్కే విధానాలను చూసి ప్రజలు పెదవి విరుస్తున్నారన్నారు. 'రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధిస్తానని ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా పెద్దత్తున చెప్పిన జగన్, " ఆ ప్రస్తావనే లేకుండా ఎన్ని వృథా మాటలు చెబుతున్నారో అవగతమైన వైసిపికి ఓట్లేసి గెలిపించినవారు, అభిమానించేవారు, సానుభూతిపరులు ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాజేస్తున్న బిజెపి ప్రభుత్వానికి మద్దతిస్తున్న టిడిపి, వైసిపి, జనసేనలు రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని శారద హెచ్చరించారు.

మానవ అక్రమ రవాణాను నియంత్రించాలి

ప్రజాశక్తి-కావలి

మానవ అక్రమ రవాణాను నియంత్రించి, అక్రమ మానవ రవాణా నిరోధక చట్టం1986ను పటిష్టంగా అమలు చేయాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాల కొండారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ముసునూరు గిరిజన కాలనీలో ఆదివారం "అక్రమ మానవ రవాణా వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో మాలకొండారెడ్డి మాట్లాడుతూ సమాజంలో దుర్మార్గులు ఆడపిల్లలను మహిళలను, చిన్నారులను అక్రమంగా తరలిస్తూ, వారిని హింసిస్తూ, వ్యభిచార గృహాలకు తరలిస్తూ, సామాజిక నేరాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షలు వేయాలని కోరారు. మోసపోయిన బాలికలకు మహిళలకు హెల్ప్ లైన్ '1098', 181 ద్వారా రక్షణ పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకొని రక్షణ పొందాలన్నారు. అలాగే అక్రమ రవాణా భాదిత మహిళలకు, ఆర్థిక సామాజిక సాధికారతను అందించి ప్రజలను నిరంతరం మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ పౌరసంస్థలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు చట్టాలపై అవగాహన పెంచి వారికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన మహిళా నేత రత్నకుమారి, చెంచులక్ష్మి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

'సంజీవని ఆరోగ్య రథం' సేవలు

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలోని తెల్లపాడు మండపం సెంటర్‌లో "సంజీవని ఆరోగ్య రథం" అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలందించారు. 150మంది గ్రామస్తులు డాక్టర్‌ను వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించి, 112మంది కంటి చూపు సమస్యలకు చికిత్స తీసుకున్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గద్దగుంట శేషయ్య యాదవ్, దబ్బగుంట మాలకొండయ్య (బుజ్జయ్య), ఒంటేరు మధు,చల్ల కొండలరావు యాదవ్, లింగంటి వెంకటరత్నం యాదవ్, కుట్టుబోయిన మాధవయాదవ్, చేబ్రోలు వీరమోహన్ నాయుడు, ఉమ్మడిశెట్టి నాగభూషణం, నల్లగంగ మధు యాదవ్, చప్పిడి వెంగళరావు యాదవ్, కురుదుంప ప్రవీణ్ యాదవ్, కేతినేని పవన్ కళ్యాణ్, ఉమ్మడిశెట్టి శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-అనంతసాగరం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని సోమశిల సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వెళ్లి వివరిస్తూ సంక్షేమ లబ్ధి కరపత్రాలను వారికి అందజేశారు. ఎంఎల్ఎ పర్యటనలో సిద్ధి గోపమ్మ అనే వితంతవు తనకు పించను రావడం లేదని ఎంఎల్ఎ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి రూ.10వేలు తన స్వంత నిధులను అందచేసి పించను మంజూరు చేయిస్తానని ఆమెకు హామీనిచ్చారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రకటించిన మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలే ఉన్నాయని, గతంలో ఐదు సంవత్సరాలు పాటు ప్రభుత్వాన్ని నడిపిన వారు ఇవన్ని ఎందుకు చేయలేకపోయారని విమర్శించారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజలంతా నీరాజనం పలుకుతున్నారని, ప్రతి పేదవాడిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పాలన చేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ద్వారా పర్యటిస్తే ఈ విషయం సుస్పష్టమవుతుందన్నారు. సోదరుడు మాజీమంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి గతంలో ప్రారంభించిన అనేక పనులు ఇప్పటికే పూర్తి చేశామని, ఈ ప్రాంతంలో హైలెవల్ కెనాల్, నారంపేట ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారిస్తున్నామన్నారు. ఆత్మకూరులో రెండు జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం ద్వారా 700 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. సెప్టెంబర్‌లో మరో జాబ్ మేళాను ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన శిక్షణ కూడా అందచేస్తున్నట్లు వివరించారు. నారంపేట ఇండస్ట్రియల్ పార్కులో పెద్ద పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి హామీనిచ్చి ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి వెంకట సుబ్బారెడ్డి, ఎంపిపి సంపూర్ణమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ అంకిరెడ్డి, తదితరులున్నారు.

ఇరిగేషన్ అభివృద్ధిలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల అభివృద్ధిలో జగన్ ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని, ఇరిగేషన్ నిర్వహణను గాలికొదిలేశారని టిడిపి కావలి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు విమర్శించారు. ఆదివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులపై వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూ.21,448కోట్లు మాత్రమే ఖర్చు పెట్టగా, టిడిపి ప్రభుత్వ హయంలో భారీగా రూ.43,750కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించామన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం నామ మాత్రంగా నిధులు కేటాయించామని తెలిపారు. జగన్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ, పోలవరం ప్రాజెక్టును గాలికొదిలేసి రైతులకు అన్యాయం చేస్తుందని వ్యాఖ్యానించారు. సోమశిల ప్రాజెక్టు కింద ఉన్న రైతులు రెండవ కారు వేసి నీటి కోసం ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో198 ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన అవసరమున్న నేపథ్యంలో వాటిని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అందులోని 102 ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతానికి చెందినవేనన్నారు. రాయలసీమ ప్రజలకు జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అన్యాయాన్ని వివరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులను గాలికి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాలేపాటి

వదిలేసిన వైసిపి ప్రభుత్వం కు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. నీటిపారుదల వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులకు సబ్సిడీలో పరికరాలను అందిస్తూ, ఇరిగేషన్ వ్యవస్థను సక్రమంగా అందించిన టిడిపి ఎప్పటికీ రైతుల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటుందన్నారు. జగన్ చేసే దుర్మార్గపు కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రాజెక్టుల విషయంలో నిధులు కేటాయించకుండా జాప్యంతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని దుయ్యబట్టారు. సమావేశంలో మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి ఏగురి చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్‌సిసెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, జిల్లా రైతువిభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మస్తాన్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోటా రమేష్, నియోజకవర్గ బిసిసెల్ ప్రధాన కార్యదర్శి బూచి రవి యాదవ్, 31వ వార్డు పార్టీ ఇన్‌ఛార్జి మంచాల ప్రసాద్, మన్నంగిదిన్నే గ్రామ ముఖ్య నాయకులు మోర్ల వెంకట్రావు పాల్గొన్నారు.

నార్తురాజుపాలెంలో అభివృద్ధి

ప్రజాశక్తి-కొడవలూరు

సంక్షేమమే తప్ప అభివృద్ధి జరగలేదని చెప్పేవారికి చెంప పెట్టులా నార్తురాజుపాలెం నిలుస్తుందని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు స్పష్టం చేశారు. మండలంలోని నార్తురాజుపాలెంలో పలు అభివృద్ధి పనులను ఆదివారం ఆయన ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీద మస్తాన్ రావు వైసిపిలో చేరడంతో పార్టీ బలం మరింత పెరిగిందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావులు ఎంతో కష్టపడి పైకి వచ్చారని తెలిపారు. ఆ ముగ్గురు ఎంత ఎదిగిన ఒదిగే ఉంటారన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, బుచ్చి మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి, యువజన విభాగ నేత నల్లపరెడ్డి కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

ఆత్మకూరు నియోజక వర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదివారం చేజర్ల మండలం ఆదురుపల్లిలోని గ్రామ దేవత ఆదారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అనంతసాగరం మండలం సోమశిలకు వెళ్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని మార్గం మధ్యలో చేజర్ల జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి ఆహ్వానం మేరకు ఆదురుపల్లికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నారికేళాలు సమర్పించి అందరి చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు.

పేకాట స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణంలో పలుచోట్ల పేకాట స్థావరాలపై ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి దాడులు నిర్వహించి పలువురును అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం పట్టణంలో గొల్లపాలెం సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుగురును అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.3,500 స్వాధీనం చేసుకున్నారు. అలాగే షబ్బీర్ కాలనీ సమీపంలో పేకాట ఆడుతున్న నలుగురును అదుపులోకి తీసుకొని రూ.2,300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది, శ్రీనివాసులు, ప్రశాంత్ పాల్గొన్నారు.

నత్తనడకన నిర్మాణాలు

- ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు పూర్తి చేయడంలో నిలువెత్తు నిర్లక్ష్యం

ప్రజాశక్తి-కావలి రూరల్

సిరిపురంలో పూర్తికాని సచివాలయం

రేకులషెడ్డులో ఆముదాలదిన్నె సచివాలయం

కావలి మండల పరిధిలోని పలు గ్రామాలలో నూతన సచివాలయ భవనాల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర ఏళ్లు పూర్తి కావస్తున్న నేటికీ నిర్మాణాలు పూర్తి కాకపోవడం విశేషం. ఈ ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తి అవుతాయో లేదో అర్థం కాని పరిస్థితిలో అటు సచివాలయం సిబ్బంది, ఇటు ఆ గ్రామస్తులున్నారు. కావలి నియోజకవర్గ పరిధిలోని సిరిపురం గ్రామంలో సచివాలయం నిర్మాణానికి ప్రభుత్వం రూ.40 లక్షల అంచనాతో సచివాలయం భవనం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పడి నేటికీ నాలుగున్నర ఏళ్లు అవుతున్న ఇప్పటికీ సచివాలయం భవనం పూర్తి కాలేదు. శ్లాబు వేసి ఒకటిన్నర సంవత్సరం అవుతుంది. అలా వదిలేశారు. ఏళ్లు గడుస్తున్నా ఈ భవనం నేటికి పూర్తి కాకపోవడం విశేషం. పాత నిర్మాణం పనులు ఆగిపోయాయి. పాత పంచాయతీ భవనంలో సచివాలయం సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఆముదాలదిన్నె గ్రామ పంచాయతీలో రూ.25 లక్షలతో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. నేటికీ పూర్తిస్థాయిలో బిల్లులు రాకపోవడంతో భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి. రేకుల షెడ్డులోనే సచివాలయం సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కమ్యూనిటీ హాల్ భవనాలో చాలీ చాలని గదులలో అవస్థలు పడుతూ సచివాలయం సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. సర్వాయిపాలెం గ్రామ పంచాయతీలో రూ.40 లక్షల అంచనాతో ఏర్పాటు చేసిన సచివాలయ భవనానికి సకాలంలో నేటికీ పూర్తిస్థాయిలో బిల్లు రాకపోవడంతో

బిల్లులు రాక పనులు ఆగిన సర్వాయిపాలెం సచివాలయం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామని ప్రచార ఆర్భాటాలు చేసే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి ఈ సచివాలయాల పనులను పూర్తి చేసి వాడకంలోకి తీసుకొని రావాలని ఆ గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

నితిన్ గడ్కరీకి బొల్లినేని కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కలిగిరి

ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని బొల్లినేనికి గడ్కరీ హామీనిచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం నాగపూర్‌లోని అయన నివాసంలో ప్రముఖ పారిశ్రామికవేత్తతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొల్లినేని వెంకట రామారావు సీతారామపురం – కావలి 167 బిజి జాతీయ రహదారి నిర్మాణ పురోగతిని మంత్రికి వివరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని గడ్కరీ హామీని చ్చారు. అనంతరం ఆయనతో అల్పాహార విందులో పాల్గొన్నారు.